విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 12, మే 2024

దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించే నాయకులనే ఎంచుకోండి

సీపీఎం మండల కార్యవర్గ సభ్యులు ఎం.మల్లికార్జున

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : ప్రస్తుత సమాజంలో ప్రజా స్వామ్యాన్ని కాపాడుతూ దేశ అభి వృద్ధి కోసం నిరంతరం కష్టపడే నాయకులకు ఓటు వేసి గెలిపిం చాలని సీపీఎం మండల కార్యవర్గ సభ్యులు ఎం.మల్లికార్జున పేర్కొ న్నారు. శనివారం విలేఖర్లతో మాట్లా డుతూ ఓటు అనే రెండు అక్షరాల పదం దేశ చరిత్రను మార్చే స్తుందని, కేంద్ర ప్రభుత్వం జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్స వంగా ప్రకటించిందన్నారు. కులమత ప్రాంతం లింగ జాతి భాష అనే బేదం లేకుండా దేశంలో 18 సంవత్సరాలు నిండిన పౌరులు అందరికీ ఓటు హక్కును కల్పిస్తోందన్నారు. పేదరికాన్ని నిర్మూలిం చడం విద్య ప్రాథమిక సదుపాయాలు పర్యావరణ, పట్టణాభివృద్ధి, వృద్ధులకు, ప్రణాళికలు, ఇలా అన్నిఅంశాలపై మన ఆలోచన ఏంట న్నది నిర్ణయించడం అందరి విధి .. కావున ప్రజలు ఆలోచించి మౌళిక సదుపాయాలు కల్పించి దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించే నాయకులకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

కేశవ్ మోసపూరిత మాటలు నమ్మొద్దు..

- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ : టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేశవ్ 20 ఏళ్ళు ఎమ్మెల్యేగా పనిచేసి మూడేళ్లు ఎమ్మెల్సీగా ఉండి నియోజకవర్గానికి ఏదీ చేయలేదని ఉరవకొండ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వంఃరెడ్డి చెప్పారు. శనివారం సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారం చివరి రోజు కావడంతో ఉరవకొండలో భారీ రోడ్ షో నిర్వహించారు. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ పయ్యావుల కేశవ్ లాంటి మోసగాళ్లను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అంట.. పయ్యావుల కేశవ్ ఉత్తర కుమారుడు లాంటివాడు సరిగ్గా యుద్ధం వచ్చినప్పుడు బృహన్నలను పెట్టి యుద్ధంలో రథం దిగి పారి పోతాడు.. అలాగే ప్రజలు కష్టంలో ఉంటే కూడా నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా ఎన్నికలు వస్తే మాత్రమే కనపడుతూ మిగిలిన సమయాల్లో పారిపోతాడని ఉదాహరించారు. గత ఎన్నికల్లో లబ్ది పొందాలని కేశవ్ పేద ప్రజలకు పట్టాలిచ్చి ఒక్కో పట్టాలో 14 సర్వే నంబర్లు వేసినప్పుడే ప్రజలను మోసం చేశాడని ఆరోపించారు. 20 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి మూడేళ్లు ఎమ్మెల్సీగా పనిచేసిన ఆయన శాశ్వతంగా నీటి సమస్యలు ఎందుకు పరిష్కరించలేక పోయారని ప్రశ్నించారు. ఏనాడైనా మేము వేసినన్ని రోడ్లు వేసావా.. ? ఎన్నికల వేళ డ్రామా లాడుతున్నావ్ అని ఎద్దేవా చేశారు. తనను గెలిపిస్తేనే ఉరవకొండ అభివృద్ధికి మరింత సాధ్యమని అన్నారు.

సాఫ్టుబాల్ పోటీల్లో పతకంతో తిరిగి రావాలి...

విశాలాంధ్ర-రాప్తాడు: ఈనెల 14 నుండి 18వ తేదీ వరకు బెంగళూరులో జరగనున్న జాతీయ అంతర్ విశ్వవిద్యాలయాల సాఫ్టుబాల్ పోటీల్లో పాల్గొనే ఎస్కేయూ సాఫ్టుబాల్ క్రీడాకారులకు శనివారం ఎస్కేయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్‌లో క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా వీసీ హుస్సేన్‌రెడ్డి, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ శ్రీనివాసన్ ,హాజరయ్యారు. హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది జాతీయ అంతర్ విశ్వవిద్యాలయాల సాఫ్ట్బాల్ పోటీలలో తృతీయ స్థానం సాధించినదని ఇది యూని వర్సిటీ చరిత్రలో మొదటిసారి అన్నారు. ఈనెల 5 నుండి 11 వరకు జరిగిన కోచింగ్ క్యాంపులో మీరు నేర్చుకున్న మెళకువలను ఆటలో ప్రదర్శించి ఈ ఏడాది కూడా మన ఎస్కేయూ కీర్తి ప్రతి ష్టను జాతీయస్థాయిలో ఇనుమడింపజేయాలన్నారు. కార్యక్ర మంలో మేనేజర్ శ్రీకృష్ణారెడ్డి, కోచ్, క్యాంపస్ స్కూల్ పీడీ వెంకటేశులు, అసిస్టెంట్ కోచ్ పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

పెన్నాహోబిలం బ్రహ్మోత్సవాల పోస్టర్లు విడుదల..

విశాలాంధ్ర-ఉరవకొండ: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ పెన్నాహోబిలం లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లను శని వారం ఆలయ ఆవరణలో ఆలయ కార్యనిర్వాహ బాధికారి కే.విజయ్‌కుమార్, ఆలయ ప్రధానార్చకులు ద్వారకా నాతాచార్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుంచి 31వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు. 20వ తేదీన శ్రీవారి ఉత్సవాలు ఆమిద్యాల గ్రామం నుంచి విచ్చేయుట, 21 ప్రాకారోత్సవం, 22 చంద్రప్రభ వాహ నోత్సవం, 23 గోవా, శేష వాహనోత్సవం, 24 హంస వాహనో త్సవం, 25 హనుమంతు వాహనో త్సవం, 26 గరుడ వాహనో త్సవం, 27 ఐరావత వాహనోత్సవం, 28 మహా రథోత్సవం, 29 ఆశ వాహనోత్సవం, 30 ధ్వజ అవరోహణం, 31న ఉత్సవాలు ఆమిద్యాల గ్రామానికి వెళ్ళు కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

ప్రభుత్వ అధికారుల వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర-ఉరవకొండ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రైవేట్ వాహనాలతో పాటు ప్రభుత్వ అధికారులు ఉపయోగించే వాహనాలను కూడా తనిఖీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి ఆదేశించడంతో శనివారం ఉరవకొండ తాహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఉన్న ప్రభుత్వ అధికారుల వాహనాలను, అసిస్టెంట్ కలె క్టర్ బొల్లిపల్లి వినూత్న అధికారుల వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికల అధికారి ఆదేశాలతోనే తాము వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. డీఎస్పీ స్థాయి పోలీస్ అధికారుల వాహనా లను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు.

ఇండియా కూటమి గెలుపు దేశానికి రక్షణ

- రైతులకు, శ్రామికులకు అండగా నిలుస్తుంది
- విద్వేషాలు రెచ్చగొట్టే బీజేపీని ఓడించండి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పిలుపు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: దేశ రక్షణ పట్ల, రైతాంగానే ఆదుకొనుట లోను, పేదలను ప్రోత్సహించే వాటిలోనూ, శ్రామికులను ఆదుకోవడం లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పెద్ద ఎత్తున విఫలం చెందాడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఎన్డీఏ ప్రభుత్వంపై విమర్శలు కురిపంచారు. శనివారం అనంతపురం నగరంలో సీపీఐ ఆధ్వర్యంలో తలపెట్టిన భారీ ర్యాలీకి రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇండియా కూటమి గెలవడం దేశానికి రక్షణగా నిలుస్తుం దని, లౌకిక వాదంతో దేశ పరిపాలన సాగిస్తుందని, దేశ ప్రజలకు ఇండియా కూటమి తరపున హామీ ఇచ్చారు. దేశ ప్రధాని తన పది సంవత్సరాల పాలనలో మత విద్వేషాలను రెచ్చగొట్టడం, ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేయడంతో పాటు భారత రాజ్యాంగాన్ని రూపుమాపాలనే దుష్ట పాలన సాగించిందని రామకృష్ణ ఆరోపించారు. ఎన్డీఏ పాలనతో పేదరికనికి, వ్యవసాయ కార్మికులను, శ్రామిక వర్గాన్ని ప్రోత్సహిస్తున్నట్లు దాఖలాలు లేవన్నారు. ఎన్డీఏ పది సంవత్సరాల పాలన అంతా కూడా ప్రతిపక్షాలను అంతం చేయాలనే ప్రయత్నాలు చేశారని, ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో వందల కోట్లతో ఓట్లు కొనుగోలు చేయాలని దురుద్దేశానికి పాల్పడుతున్నారని, ఏ రకంగానైనా సరే అధికారాన్ని చేజిక్కించుకోవాలని వారి ప్రయత్నాలు ఉన్నప్పటికీ ఇంతవరకు జరిగిన మూడు దపాల ఎన్నికల్లో ఎన్డీఏకు ఎదురుగాలి వీచిందనే విషయం వారికి అర్థమైందన్నారు. ఇదివరకు జరిగిన మూడు దఫాలుగా జరిగిన ఎన్నికల్లో ఇండియా కూటమిని ఆదరించారనే విషయం ఎన్డీయేకు స్పష్టమైందన్నారు. ప్రజలు ప్రజా స్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉంది కనుక మన ప్రాథమిక హక్కులు, రాజ్యాంగం ద్వారా వచ్చిన రిజర్వేషన్లు రద్దు కాకుండా ఉండాలంటే ఇండియా కూటమి అధికార పీఠాన్ని చేజిక్కించు కోవాలన్నారు. ఎన్డీయే కూటమికి దేశంలోనే ముస్లింలు, క్రైస్తవులు, పేదలు, రైతులు, కార్మి కులు దూరమయ్యారనే విషయాన్ని ప్రధానికి అర్థమైంది అన్నారు. ఎన్నికల ఓటింగ్ సమయం దగ్గర్లో వుందని ప్రజలు మరింత జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలన్నారు. రాష్ట్ర ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఏమిటంటే జగన్, చంద్రబాబు ఇద్దరిలోఎవరికి ఓటు వేసినా మోడీకి వేసినట్లేనని ఇది వాస్తవాన్ని ప్రజలందరూ గుర్తించాలని రామకృష్ణ కోరారు. ముఖ్యమంత్రి జగన్ ఐదు సంవత్సరాల పాలన ప్రజా సంక్షేమా నికి, రాష్ట్ర అభివృద్ధికి విడ్డూరంగా పాలన సాగించారని తన ప్యాలెస్‌లో కూర్చొని నియంతల పాలన సాగించడం కారణంగా రాష్ట్రం ఆర్థికంగా, అభివృద్ధి పరంగా బాగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్‌డిఏ, వైసీపీ పాలనకు ప్రజలు స్వస్తి చెప్పాలని, రాష్ట్రానికి కాపాడే బాధ్యత ఇండియా కూటమి తీసుకుంటుందని ప్రజలు ఆదరించా లన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు వి.మల్లికార్జున, జాఫర్‌లు మాట్లాడారు.

ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వినోద్ కుమార్..

విశాలాంధ్ర-అనంతపురం : సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను చేపట్టడం జరిగిందని, ఎన్నికలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వినోద్‌కుమార్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సాధారణ ఎన్నికలపై సిపిఎఫ్ కమాండెంట్‌లతో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికలలో సిపిఎఫ్ కమాండెంట్లకు కేటాయించిన విధులు, వారి పాత్ర ముఖ్యమైనదన్నారు. జిల్లాలో ఎన్నికల కోసం పలు క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా పోలింగ్ కేంద్రాల్లో సీఏపీఎఫ్ బలగాలను నియమించడం జరిగిందని, ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికలను సజావుగా నిర్వహించాలన్నారు. పోస్ట్ పోల్ వైలెన్స్ ఎక్కడా కూడా జరగకుండా చూడాలని, ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం అన్ని రకాల పకడ్బందీ బందోబస్తు చర్యలు తీసుకోవా లన్నారు. జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీస్ ద్వారా పోలింగ్ కేంద్రాల వద్ద చేసిన ఏర్పాట్లను, ఎన్నికల ప్రక్రియను వివరిం చారు. జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాలలోనూ 100 శాతం వెబ్ క్యాస్టింగ్ చేస్తున్నామని, పోలింగ్ బూత్ ఆవరణలో ఎన్నికల కమిషన్ సూచనల మేరకు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ ఏజెంట్లు, మీడియా, అభ్యర్థులు, ఎన్నికల అధికారు లకు అందించిన పాసులను క్షుణ్ణంగా పరిశీలించి వారిని పోలింగ్ కేంద్రాల వద్దకు అనుమతించా లన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ ఎన్నికల కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీఏపీఎఫ్ బలగాలతో పాటు క్విక్ రెస్పాన్స్ టీమ్లు , ఫ్లయింగ్ స్క్వాడ్లు వారికి కేటాయించిన ప్రాంతా లలో తిరుగుతుం టారని, ఎక్కడైనా సమస్యలు ఉన్నా వారికి తెలిపితే వారు అక్కడికి వచ్చి పరిస్థితిని త్వరగా నియంత్రించేందుకు వీలవుతుం దన్నారు. ఓటర్లు, అభ్యర్థులు, ఏజెంట్ల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించా లన్నారు. బందోబస్తు సిబ్బంది పోలింగ్ కేంద్రం వద్ద ప్రతి అంశాన్ని పరిశీలించా లన్నారు. సమావేశంలో ప్రొబెషనరీ ఐపీఎస్ అధికారులు మాధవ్ ఉపాధ్యాయ్, ప్రశాంత్ రాజ్, అభిషేక్‌కుమార్ యాదవ్, రుహాని, శైలజ, భూషరబాను, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, సిపిఎఫ్ కమాండెంట్లు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రజలకు తెలియజేయాలని జాయింట్ కలెక్టర్ వినీత అన్నారు. శనివారం మండల కేంద్రమైన బొమ్మనహాళ్ రెవెన్యూ కార్యాలయాన్ని సందర్శించి తనిఖీ చేశారు. ఎన్నికల ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందని ఎన్నికల అధికారులను ఆరా తీశారు. ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేలా ప్రజలకు తెలియజేయాలన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న వాహనాలను తనిఖీ చేశారు. మీడియాతో మాట్లాడకుండా వెళ్లిపోయారు. వీరి వెంట తహశీల్దార్ రామాంజినమ్మ ఉన్నారు.

అనంతలో రాత్రి వేళ ముమ్మర తనిఖీలు

విశాలాంధ్ర-అనంతపురం: పోలింగ్ సమీపిస్తుండటంతో అనంతపురం నగర పోలీసులు జిల్లా కేంద్రంలో తనిఖీలు విస్తృతం చేశారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలతో నిన్న రాత్రి నిరవధిక తనిఖీలు కొనసాగాయి. అనంతపురం డీఎస్పీ టి.వి.వి ప్రతాప్ నేతృత్వంలో జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారులు, కూడళ్లు, కాలనీలు, శివారు ప్రాంతాలలో వాహనాలను చెకింగ్ చేశారు. ఓటర్లను ప్రభావితం చేసే డబ్బు, లిక్కర్, ఎన్నికల తాయిలాలకు సంబంధించిన సామాగ్రి అక్రమ రవాణా చేయకుండా నియంత్రించారు. ఆర్టీసీ బస్టాండు, రైల్వే స్టేషన్ లలో తనిఖీలు నిర్వహించి అనుమానితులను మరియు వారు తీసుకెళ్తున్న లగేజీ బ్యాగులను లోతుగా చెక్ చేశారు. ఈ తనిఖీలలో సి.ఐ లు రెడ్డెప్ప, క్రాంతికుమార్, ధరణీకిశోర్, ప్రతాప్ రెడ్డి మరియు స్థానిక పోలీసులతో పాటు కేంద్ర సాయుధ పోలీసులు పాల్గొన్నారు.

అనంత వైద్య కళాశాలలో 112కు చేరిన పీజీ సీట్లు

- వైద్యుల సమష్టి కృషి ఫలితం..
- కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యరావు..

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం వైద్య కళాశాలలోని జనరల్ మెడిసిన్ డిపార్ట్మెంట్‌కు కొత్తగా 4 పీజీ సీట్లు, ఆర్థోపెడిక్స్ కు నాలుగు పీజీ సీట్లు నేషనల్ మెడికల్ కమిషన్ మంజూరు చేసినట్లు ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు తెలిపారు. జాతీయ వైద్య మండలి పిజి సీట్ల కొరకు నిర్వహించిన ఇన్స్పెక్షన్‌లో అనంత వైద్య కళాశాల, ప్రభుత్వ సర్వజన వైద్యశాల నాణ్యత ప్రమాణాలు అత్యంత బాగుండడంతో ఇదివరకు ఉన్న జనరల్ మెడిసిన్ లోని ఐదు పీజీ సీట్లకు మరొక నాలుగు సీట్లను కలిపి మొత్తం తొమ్మిది పీజీ సీట్లను, ఆర్థోపెడిక్స్ డిపార్ట్మెంట్లో ఇదివరకు ఉన్న మూడు పీజీ సీట్లను ఏడు పీజీ సీట్లకు పెంచడంతో ఇదివరకు ఉన్న 104 పీజీ సీట్లుకు 8 పిజి సీట్లు పెరగడంతో 112 సీట్లకు చేరుకున్నాయి. గైనకాలజీ డిపార్ట్మెంట్లో ఇదివరకు తీసివేసిన రెండు పీజీ సీట్లను తిరిగి మంజూరు చేయడం తో గైనకాలజీ పీజీ సీట్లు యథావిధిగా 12 సీట్లకు చేరుకున్నాయి. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కె ఎస్ ఎస్ వేంకటేశ్వర రావు, జనరల్ మెడిసిన్ ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ భీమసేనాచారి, ఆర్థోపెడిక్ ప్రధాన విభాగాధిపతి డాక్టర్ ఆత్మారాం, గైనకాలజీ ప్రధాన విభాగాధిపతి డాక్టర్ శంషాద్ బేగంలు వారి సిబ్బంది సహకారంతో పిజి సీట్లు పెరగడం జరిగిందని, వారందరి కృషి అభినందనీయం అని తెలిపారు. ఇంకా రావాల్సిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో న్యూరో సర్జరీ విభాగానికి ఎం సి హెచ్ సీట్లు, పల్మనాలజీ విభాగానికి ఎండి పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లు కొరకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు నేషనల్ మెడికల్ కమిషన్ బృందంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని, రానున్న రోజుల్లో ఆ రెండు విభాగాలకు కూడా సీట్లు మంజూరు అవుతాయని ఆశాభావాన్ని మెడికల్ కళాశాల ఎన్ఎంసి బృందం సభ్యులు డాక్టర్ శ్యాం ప్రసాద్, డాక్టర్ పద్మ శ్రావణి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ప్రవీణ్ దిన్ కుమార్, డాక్టర్ బసిరెడ్డి ప్రవీణ, డాక్టర్ బి ఎం ఎస్ ప్రసాద్ తెలిపారు. పీజీ సీట్ల పెరుగుదలలో ప్రిన్సిపాల్ మరియు సూపరిం టెండెంట్ సహకారాలు, సూచనలు చాలా ఉపయోగపడ్డాయని ఎన్ ఎం సి మెడికల్ కళాశాల బృందం తెలిపింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాణిక్యరావు ఛాంబర్‌లో కేకు కోసి ప్రొఫెసర్లు డాక్టర్లతో సంతోషాన్ని పంచుకున్నారు. సంవత్సరానికి 112 మంది చొప్పున మూడు సంవత్సరాలలో 336 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు అనంత జిల్లాలోని పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించనున్నారని హర్షం వెలిబుచ్చారు.

రైతులను మోసం చేసిన నాయకులను వదిలే ప్రసక్తే లేదు..

బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిందునూరు నాగరాజు

మాట్లాడుతున్న చిందునూరు నాగరాజు

విశాలాంధ్ర-రాయదుర్గం: అమాయక రైతుల భూమిని తక్కువ ధరకే లబ్ధిదారుల నుండి కొనుగోలు చేసి అధిక ధర ప్రభుత్వానికే అమ్మి రైతులను మోసం చేసిన నాయకులను వదిలే ప్రసక్తే లేదంటూ బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిందునూరు నాగరాజు మండిపడ్డారు. ఆదివారం రాయదుర్గం పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బీటీపీ లే అవుట్ లో జరిగిన భూమి కొనుగోలు రాజకీయ నాయకులు స్కాము ఆధారాలతో సహా మీడియా సమావేశంలో చూపించారు. సర్వే నంబర్ 36-ఏ, 4.52 నాలుగున్నర ఎకరాల భూమిని ప్రభుత్వానికి రూ.1.50 కోట్లు ఇచ్చి లబ్ధిదారులకు కేవలం రూ.36 లక్షలు మాత్రమే ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన ఒక కోటి 21లక్షల రూపాయలు ప్రజా ప్రతినిధి ఇంటికి, ముట్ట చెప్పారని ఆ మొత్తాన్ని లబ్ధిదారులకు అందించేదుకు సిట్టింగ్ జడ్జితో కమిటీ త్వరలోనే వేస్తామన్నారు. ఎంతటి వారినైనా సరే ఇస్కాము చేసిన వారిని వదిలి పెట్టేదే ప్రసక్తే లేదన్నారు .నోటు తీసుకొని ఓటు వేస్తే మీ దగ్గర నుంచి లాక్కొని మీకే ఇస్తున్నారు తస్మాత్ జాగ్రత్త ఓటరు మహాశయులకు విజ్ఞప్తి చేశారు. బీఎస్పీ పార్టీని గెలిపించండి మీకు అండగా నేను నిలబడతానన్నారు అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తానన్నారు. నవ రత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో బీటీపీ లే అవుట్‌లో జరిగింది స్కాం ఆధారాలతో సహా బయట పెడుతున్నాను, సిట్టింగ్ జడ్జితో విచారణ కమిటీ ఏర్పాటు చేసి లబ్ధిదారు లకు అందాల్సిన సొమ్ము చెల్లించే రకంగా న్యాయం చేస్తామన్నారు .. అక్రమంగా ప్రజా ప్రతినిధి ఆధారాలతో సహా విలేకరులకు ఆధారాలు చూపించారు. అమాయక ప్రజల భూమిని అక్రమంగా సొమ్ము చేసుకున్న అధికార పార్టీ నాయకుల నుండి లబ్ధిదారులకు అందించడం బహుజన సమాజ్ పార్టీ చేసి మొదటి కర్తవ్యం ఇలాంటివి ఎక్కడైనా అన్యాయం నియోజకవర్గం లో జరిగితే బహుజన పార్టీ నాయకులకు అధికారులకు బుద్ధి చెప్పడమే తమ లక్ష్యం అన్నారు.

జేసీ అస్మిత్ రెడ్డి గెలవాలని పూజలు

విశాలాంధ్ర-తాడిపత్రి : మండలంలోని పులి ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, జెసి వీరాభిమాని మురళి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి శనివారం పాదయాత్ర చేపట్టారు. మురలి మోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా తన స్వగ్రామం పులి పొద్దుటూరు గ్రామం నుంచి ఆలూరు కోన రంగనాయకులు స్వామి దేవాలయం వరకు పాదయాత్ర వెళుతున్నట్లు తెలిపారు. అనంతరం ఆలూరు కోన రంగనాయకుల స్వామివారికి జేసీ అస్మిత్ రెడ్డి గెలవాలని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రత్యేక పూజలు చేశారు. మే 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో జేసీ అస్మిత్ రెడ్డి అధిక మెజారిటీతో గెలవబోతున్నా దని తన కార్యకర్తలతో కలిసి ధీమ వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రన్నతోనే సాధ్యమని ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రి అవుతున్నారని చెప్పారు. పాదయాత్రలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు నారాయణ రెడ్డి, పల్లె కొండా రెడ్డి, నాగముని రెడ్డి, మదూరు నాగేశ్వరరెడ్డి, పల్లె జగదీశ్వర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, రంగస్వామి రెడ్డి, జుటూరు కేశవ రెడ్డి, జూటూరు ప్రసాద్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, షేక్షవలి, ఓబులనారాయణ రెడ్డి, రహీమ్, ఫక్రుద్దీన్, పొలిమేర రామ్మోహన్ రెడ్డి, మాబు, హజీవలి, మాస్తాన్, కుళ్ళాయప్ప పాల్గొన్నారు.

రాప్తాడును ఎవరు అభివృద్ధి చేశారో గమనించండి

- మాజీ మంత్రి పరిటాల సునీత..

రోడ్ షోలో మాట్లాడుతున్న పరిటాల సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: టీడీపీ హయాంలో 2014 నుంచి 2019 వరకు నా పాలన చూశారు.. 2019 నుంచి ఇప్పటి వరకు ప్రకాష్ రెడ్డి పాలన కూడా చూశారు... మీకు ఎవరు న్యాయం చేశారు.. ఎవరు అభివృద్ధి చేశారో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత కోరారు. చివరి రోజు ఆమె సొంత మండలం రామగిరి కొత్తగాదిగకుంట, మాదాపురం, నసనకోట, ముత్యాలంపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ తనకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నసనకోటలో జరిగిన ప్రచారంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు తిరుణగరి జ్యోత్స్న పాల్గొన్నారు. సునీత మాట్లాడుతూ నేను మంత్రిగా ఉన్న సమయంలో ఇది నా సొంత ప్రాంతం అని భావించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానని... కానీ ఇక్కడ కూడా గత ఎన్నికల్లో ప్రకాష్ రెడ్డికి ఓటు వేశారన్నారు. ఇది నాకు బాధ కల్గించిందన్నారు. అభివృద్ధి చేసే వారికి ఓటు వేస్తే ఫర్వాలేదు కానీ.. ఇలా నేను అభివృద్ధి చేస్తే... ప్రకాష్ రెడ్డికి ఓటు వేయడమేంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిని గెలిపించిన వైసీపీ నాయకులకు నేను ఒక్కటే అడుగుతున్నా.. ఈ ఐదేళ్లలో ఒక జానెడు రోడ్డు వేశాడా.. ఒక్క చెరువుకైనా నీరు ఇచ్చారా.. ఇలాంటి అంశాలపై ప్రకాష్ రెడ్డిని ఎందుకు నిలదీయరా అన్నారు. పైగా ప్రకాష్ రెడ్డి కర్ణాటక ప్రాంతం నుంచి జనాన్ని తీసుకొచ్చి.. ఇక్కడ రెచ్చిపోతున్నాడని మండిపడ్డారు. గతంలో మీ కుటుంబ సభ్యులు పరిటాల రవి దగ్గర చెంప దెబ్బతిన్న సంఘటన మర్చిపోవద్దని హెచ్చరిం చారు. మేము గ్రామాలు ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటున్నామని.. మీలాగా చిచ్చు పెట్టి రాజకీయాలు చేయడం మాకు రాదన్నారు. ఇన్ని రోజులు మీరు సాగించిన దురాఘతాలు అంతమవుతాయని.. జూన్ 4 నుంచి ప్రకాష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే అవుతాడన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నియోజకవర్గంలో భూ దోపిడీలు సాగాయని.. ఇప్పుడు ఇలాంటి వాటికి అదనంగా జగన్ రెడ్డి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారన్నారు. ఈ చట్టం వస్తే ప్రకాష్ రెడ్డి సోదరులు లాంటి వారు చేసే దౌర్జన్యాలకు హద్దే ఉండదన్నారు. సీఎం జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రతులను టీడీపీ నేతలతో కలిసి దహనం చేశారు. జగన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన చేశారు. మన భూమి మన రెక్కల కష్టంతో సంపాదించిన భూమిని, తాతలు, తండ్రుల నుంచి వారసత్వంగా వచ్చిన భూమికి ఇతను రక్షణ కల్పించడం ఏంటని ప్రశ్నించారు. మన భూమి వారి దగ్గర పెట్టుకుని జిరాక్స్ పత్రాలు ఇస్తామంటున్నారని.. ఇది దేశ చరిత్రలో ఎక్కడైనా ఉందా అన్నారు. ఇన్ని రోజులు దౌర్జన్యాలతో చేసిన భూ దోపిడీ.. అధికారికంగా సాగుతుందన్నారు. అందుకే జగన్ రెడ్డికి ఓటు ద్వారా రైతులు అన్ని వర్గాల వారు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 12, మే 2024

ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోండి

- శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వారిపై కఠిన చరలు

- పోలీసుల భారీ కవాతు

విశాలాంధ్ర-గోరంట్ల: ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వేయాలని సీఐ సుబ్బరాయుడు తెలిపారు. ఎవరైనా పోలింగ్ సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ బ్రాడ్ కాస్టింగ్‌తో కూడిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, ఎవరు ఎలాంటి వాటికి పాల్పడిన చర్యలు తప్పమన్నారు. ఎస్పీ ఎస్ వి. మాధవ రెడ్డి ఆదేశాల మేరకు, పెనుకొండ డిఎస్పీ బాజీ జాన్ సైదా ఆద్వర్యములో, గోరంట్ల పోలీసు స్టేషన్, ఇన్‌స్పెక్టరు, ఏం. సుబ్బరాయుడు, సిబ్బంది మరియు సిఆర్పిఎఫ్ బెటాలియన్, కామండెంట్ రాజేష్ కుమార్ మరియు వారి సిబ్బంది ఇన్స్పెక్టర్ లు టీకే. ఘోష్, డిబి. మహత, ఏస్ ఐ లు రామా రావు, విశ్వ మిత్ర తివారీ,కే ఏం. పలని స్వామి, సంతోష్ కుమార్ మరియు వారి సిబ్బంది తో పాటుగా , జరగబోవు 13 న సోమవారం జరగనున్న ఎన్నికల దృష్ట్యా శనివారం గోరంట్ల పట్టణంలోని సమశ్యాత్మక ప్రాంతాలు గుమ్మయ్యగారిపల్లి క్రాస్ నుండి భారత్ పెట్రోల్ బంక్ వరకు, సంత మార్కెట్, ఉర్దూ స్కూల్, గర్ల్ హై స్కూల్, బస్ స్టాండ్ ఏరియా లలో కవాతు నిర్వహించి, ప్రజలందరు తమ ఓటు హక్కుని స్వచ్చగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన ప్రచార ఘట్టం

- రేపే సార్వత్రిక ఎన్నికల పోలింగ్
- జూన్ 4న తేలనున్న ఎమ్మెల్యే అభ్యర్థుల భవితవ్యం
- సర్వత్రా ఉత్కంఠ రేపుతున్న ఎన్నికలు
- నువ్వా? నేనా? అన్న రీతిలో పోటాపోటీ ముగిసిన ప్రచారాలు

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం నియోజక వర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలో ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారపర్వం శనివారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. ఈనెల 13న సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4వ తేదీన తేలనున్న ఎమ్మెల్యే అభ్యర్థుల జయ అపజయాలు, సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. ఎన్నికలు, వాటి ఫలితాలపై ప్రజల నిరీక్షణ కొనసాగుతోంది. నువ్వా? నేనా అన్న రీతిలో పోటాపోటీగా ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారాలు కొనసాగాయి. ధర్మవరం నియోజకవర్గంలో వైసీపీ పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఎన్డీఏ కూటమిగా బీజేపీ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్, కాంగ్రెస్ అభ్యర్థిగా రంగన్న అశ్వత్థ నారాయణతో పాటు 12 మంది ఇండిపెండెంట్, ఇతర పార్టీలు వెరసి 15 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. తమదైన శైలిలో ఆయా పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు నాయకులు, కార్యకర్తలతో హోరాహోరీగా మండలాలలో తమ ప్రచారాన్ని తమదైన శైలిలో కొనసాగించారు. ఇక ఈనెల 13న నిర్వహించబడే ఎన్నికల్లో ప్రజల యొక్క ఓటు నాడి తెలిసిపోతుంది. ఈ ఓటు నాడీ యొక్క ఫలితాలు జూన్ 4వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రజలకు తెలుస్తాయి. ఏది ఏమైనా ఎమ్మెల్యే అభ్యర్థుల్లో కొంతమంది నగదును కూడా పంపిణీ చేశారు. ఓటరు నాడి ఎలా ఉంటుందో? తెలియని అభ్యర్థులు నగదు హవాను లక్షల్లో అనేక వార్డుల్లో పంపిణీ చేశారు. ప్రజలు బహిరంగంగా ఫలానా పార్టీ వారు ఇంత ఇచ్చారు, మరో పార్టీ వారు అంత ఇచ్చారు!! అంటూ చర్చ వినవస్తోంది.

ఐదు సంవత్సరాల్లో వైసీపీ ప్రవేశపెట్టిన పథకాలు వాస్తవంగా ప్రజలు లబ్ధి పొందారా? లేదా? అన్న విషయం ఓటరు నాడీ ద్వారా తెలిసిపోతుంది. ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్ల విషయంలో పూర్తిగా నిమగ్నమయ్యారు. ధర్మవరం నియోజకవర్గంలో నాలుగు మండలాలలో 290 పోలింగ్ బూతులు కూడా ఏర్పాటు చేశారు. మరి ఎమ్మెల్యే అభ్యర్థులందరూ కూడా ఈనెల 14వ తేదీ నుంచి జూన్ మూడవ తేదీ వరకు నిరీక్షణ చేస్తే, జూన్ 4వ తేదీన ఎవరు విజయం సాధిస్తారు.. ఎవరు అపజయానికి గురయ్యారన్న విషయం తేలనున్నది. అన్ని పార్టీలు ధర్మవరం నియోజకవర్గం ఎన్నికలు ఫలితాల ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.

పోలింగ్‌కు సర్వం సిద్ధం

- కలెక్టర్ అరుణ్ బాబు - ఎస్పీ మాధవరెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి : జిల్లాలో ఈనెల 13న జరగనున్న ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధం చేశామని కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 16,56,775 మంది ఓటర్లు ఉండగా మొత్తం పోలింగ్ కేంద్రాలు 1571 ఉన్నాయన్నారు. సమస్యలు లేని పోలింగ్ కేంద్రాలు 1262 ఉండగా సమస్యాత్మక కేంద్రాలు 299 ఉన్నాయన్నారు. ఈ ఎన్నికల సమయంలో రూ.2.35 కోట్లు నగదు, 15165 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. 1128 మందిని బైండోవర్ చేసామన్నారు. అంతర్రాష్ట్ర అంతర్ జిల్లాల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటర్లు కాని వారు ఈ జిల్లా నుంచి ఈరోజు సాయంత్రమే వెళ్లిపోవాలని ఆదేశించామన్నారు. 13వ తేదీ పోలింగ్ రోజున పోలింగ్ బూతులకు 200 మీటర్ల దూరంలో అభ్యర్థులు ఉండవచ్చన్నారు. అనుమతులు ఉన్న వాహనాలు మాత్రమే అనుమతిస్తామని ఆయుధాలతో ఎవరు తిరగరాదన్నారు. జిల్లా అంతట 144 సెక్షన్ అమలులో ఉంటుందని గుంపులు గుంపులుగా ఎక్కడ ఉండరాదని ఎక్కడా మద్యం అమ్మకాలు జరగరాదన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు అదనపు బలగాలను నియమించమన్నారు. 12వ తేదీ సాయంత్రానికి ఎన్నికల సామాగ్రితో ఎన్నికల అధికారులు చేరుకోవాలని అన్నారు. సోమవారం ఉదయం 5:30 గంటలకే మాక్ పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. 24000 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు పూర్తి చేశామని ఎక్కడ ఏం జరిగినా క్షణాలలో తెలిసిపోతుందన్నారు. అదే రోజు రాత్రికి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూములకు చేరవేయడం జరుగుతుందన్నారు. హిందూపురం, పెనుకొండ, మడకశిర టాలెంట్ బాక్సులను బిట్స్ కళాశాలలో గల స్ట్రాంగ్ రూములలో భద్రపరచడం జరుగుతుందన్నారు. అలాగే పుట్టపర్తి, కదిరి, ధర్మవరం నియోజకవర్గాల బ్యాలెట్ బాక్స్ లను లేపాక్షి సమీపంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరచడం జరుగుతుందన్నారు. 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, అన్ని పోలింగ్ కేంద్రాలలో భద్రతతో పాటు సిబ్బందిని నియమించామన్నారు. ఎవరైనా గొడవలకు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరంగా కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీఆర్ఓ కొండయ్య, డిపిఆర్ఓ వేలాయుధం పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో శనివారం సాధారణ ఎన్నికలు - 2024 కు సంబంధించి ఈసీఐ ఐటి యాప్స్, ప్రీ పోల్ మరియు పోల్ డే ఐటి అప్లికేషన్లు, తదితర అంశాలపై కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) పాత్రికేయులతో మాట్లాడారు. పోలింగ్ రోజు ఓటర్లు పెద్ద ఎత్తున తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్యమైన ఈనెల 13వ తేదీన నిర్వహించే పోలింగ్ కోసం అన్ని విధాలా సర్వసన్నద్ధంగా ఉన్నామన్నారు. సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కమీషన్ వారు ఐటీ అప్లికేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ రోజు అధికారులు ఎలాంటి యాప్ లను ఉపయోగిస్తారు, శనివారం 6 గంటల తర్వాత ఎవరైనా ఉల్లంఘనలకు పాల్పడితే సీ-విజిల్ యాప్, జిపిఎస్ ద్వారా సెక్టోరియల్ అధికారులను ఎలా ట్రాక్ చేస్తాము, పోలింగ్ పర్సనల్స్ ను ఎలా ట్రాక్ చేస్తాము, ఎలక్షన్ సీజర్స్ మేనేజ్మెంట్ సిస్టం ఆన్లైన్లో ఎలా చేస్తాము, కేవైసీ యాప్ లో అభ్యర్థుల వివరాలు, ఓటర్ హెల్ప్ లైన్ యాప్, సువిధ యాప్, సక్ష్యం యాప్ లాంటి 21 యాప్ లు ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఈ యాప్ ల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు.

ఈఆర్వో నెట్.... ఓటర్ జాబితా మొత్తం ఇందులో దొరుకుతుంది. ఓటరు జాబితాలో పురుషులు ఎంతమంది ఉన్నారు, మహిళలు ఎంతమంది ఉన్నారు, ట్రాన్స్ జెండర్స్ ఎంతమంది ఉన్నారు, అనే వివరాలు అసెంబ్లీ నియోజకవర్గం పార్లమెంట్ నియోజకవర్గ వారీగా లభిస్తాయి.

ఎన్కోర్... ఈ అప్లికేషన్‌లో ప్రీ పోల్ ఆక్టివిటీలు, పోలింగ్ యాక్టివిటీ, పోస్ట్ పోల్ ఆక్టివిటీలు, ఫలితాలు ప్రకటించే వరకు ఉపయోగించడం జరుగుతుంది.

సీ-విజిల్... మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ సంబంధించి ఏవైనా ఉల్లంఘనలు జరిగితే సీ-విజిల్ ద్వారా ప్రజలు ఫిర్యాదు చేయవచ్చును. దీనిపై 100 నిమిషాల్లో విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

శ్రీనివాసుడికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని శ్రీనివాస నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించామని అర్చకులు రాజేష్ ఆచార్యులు తెలిపారు. స్వామివారికి తొలుత వివిధ అభిషేకాలతో పాటు, అర్చనలు, వివిధ పూలమాలలతో పాటు తులసీ మాల అలంకరించిన వైనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అర్చకులు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి అనునిత్యం సమాజంలో పోటీ తత్వంలో నివసిస్తున్నాడని, అలాంటి వారందరూ కొంత సమయాన్ని దైవార్చన కొరకు కేటాయిస్తే, జీవితం సుఖవంతంతో పాటు మనశ్శాంతి కూడా లభిస్తుందని తెలిపారు.

ప్రభుత్వ పెన్షనర్లను ఆర్థిక సుడిగుండంలో నెట్టేశారు..

విశాలాంధ్ర-ధర్మవరం: నేటి వైసీపీ ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను పట్టించుకోకుండా ఆర్థిక సుడిగుండంలో నెట్టివేసిందని ధర్మవరం తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చలపతి, రాష్ట్ర పెంచరల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దన్న గౌడ్ తెలిపారు. శనివారం మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో పెన్షనర్ల సమస్యలను పట్టించుకోవడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం కావడంతో, రాష్ట్రంలోని పెన్షనర్లు ఎన్నో ఇబ్బందులకు, ఇక్కట్లకు గురి కావలసిన పరిస్థితి ఏర్పడడం దారుణమని తెలిపారు. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా11వ పీఆర్సీని చిందరవందర చేసి 27 శాతం ఐఆర్‌కు పీఆర్సీలో 23 శాతానికి తగ్గించి, పెన్షనర్ల ఏజ్ పెన్షన్ 70 సంవత్సరములు వారికి 10 శాతాన్ని 7 శాతంగా చేయడం, 75 సంవత్సరముల వారికి 15 శాతాన్ని 12 శాతంగా చేయడం దారుణమని తెలిపారు.2018 నుండి పెన్షనర్లకు ఇవ్వాల్సిన కరువు బకాయిలు చెల్లించకుండా దాదాపు ఒక్కొక్కరికి రెండు లక్షల మేర బకాయిలను నిలిపివేయడం తగునా? అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చాలామంది ఈ కరువు బకాయిలు తీసుకోకొనే మృతి చెందడం కూడా జరిగిందని తెలిపారు ఆ డబ్బు ఆ కుటుంబానికి ఎంతో అవసరమని తెలిపారు. పెన్షనర్లకు అనారోగ్యం వస్తే ఏ వైద్యశాలలో కూడా సక్రమమైన వైద్యం అందించడం లేదని తెలిపారు. మేము దాచుకున్న డబ్బులు వాడుకొని మాకు ఇవ్వవలసిన బకాయిలు ఇవ్వలేదని, మాకు ఒకటవ తేదీ రావాల్సిన పెన్షన్ ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి రావడం దారుణమన్నారు. ఈ ప్రభుత్వ పెన్షనర్లకు చేసింది ఏమీ లేదని, ఎన్డీఏ కూటమి మాకు అన్ని విధాలా సహకరించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. సమావేశంలో ఒక తీర్మానం చేసి ఎన్డీఏ కూటమికి ఓటు వేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి సుధాకర్, కార్యదర్శి నర్సిరెడ్డి, సభ్యులు రామచంద్ర, శ్రీరాములు, రామిరెడ్డి, నరసింహప్ప, వెంకటస్వామి, శివ బాలన్న తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోండి....

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రజలందరూ కూడా తమ ఓటు హక్కును నిర్భయంగా రాజ్యాంగం ప్రకారం వినియోగించుకోవాలని, భయాందోళన చెందాల్సిన అవసరం కూడా లేదని డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. శనివారం పట్టణంలోని పలు కూడలిలో కేంద్ర పోలీస్ బలగాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రదర్శన ఓటర్లలో ధైర్యాన్ని కూడా నింపింది. డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన నియోజకవర్గంలో 290 పోలింగ్ బూతులలో ఓటర్లు తమ పోలింగ్ బూత్ వద్ద తమ ఓటును సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్ వద్ద కేవలం ఓటర్ కార్డు ఉన్నవారికి మాత్రమే అనుమతి ఉంటుందని, తెలిపారు. స్వేచ్ఛ వాతావరణంలో ఎన్నికలు జరగాలని, ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని, ఓటుతోనే అభివృద్ధి అనేది ఆధారపడి ఉందని తెలిపారు. ఓటర్లను ఎవరైనా భయభ్రాంతులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అవాంఛనీయ సంఘటనలు, గొడవలకు అవకాశం లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం, కేంద్ర, రాష్ట్ర బలగాల పోలీసులు పాల్గొన్నారు.

13వ తేదీ వరకు మద్యం షాపులు బంద్

విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలో గల మద్యం షాపులు అన్నీ కూడా ఈనెల 11వ తేదీ రాత్రి 7 గంటల నుండి 13వ తేదీ రాత్రి 7 గంటల వరకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మద్యం దుకాణాలను పూర్తిగా బంద్ చేయాలని సేబ్ సీఐ గురు ప్రసాద్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇదివరకే మా జిల్లా అధికారులు మద్యం షాపుల వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, తప్పక ఆదేశాలు మద్యం షాపు యజమానులు పాటించాలని తెలిపారు. ఈనెల 13వ తేదీ ఎన్నికల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు.

గోరంట్లలో భారీ చోరీ ...

-29 తులాలు బంగారం, రూ.4.10 లక్షలు చోరీ

విశాలాంధ్ర-గోరంట్ల : గోరంట్లలో శుక్రవారం రాత్రిలో భారీ చోరీ జరిగింది. పాత గ్రామీణ బ్యాంక్ సర్కిల్‌లో మెయిన్ రోడ్డులో బంగారు దుకాణం నిర్వహిస్తున్న కేశవాచారి తాహసిల్దార్ కార్యాలయం ఎదుట కాపురం ఉంటున్నాడు. శుక్రవారం వారి బంధువుల ఇంటికి ఫంక్షన్ ఉండడంతో జీనవాండ్లపల్లి వద్దకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్ళాడు. వర్షం కురవడం.. రాత్రి కావడంతో శుక్రవారం రాత్రి బంధువుల ఇంటిలోనే ఉండి శనివారం ఉదయం వచ్చి చూడగా ఇంటికి వేసిన ప్రధాన ద్వారం తలుపు తీసి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని బట్టలు, సామగ్రి చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. దీంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ సుబ్బరాయుడు, ఏఎస్ఐ మద్దిలేటి సిబ్బందితో అక్కడ చేరుకొని పరిశీలించగా ఇంటికి వెనక వైపు నుంచి కాంపౌండ్‌లోకి ప్రవేశించి కాంపౌండ్‌కు వేసిన గేటుకు తాళం పగలగొట్టి లోపలికి వెళ్లి ప్రధాన డోర్ కు వేసిన డోర్ లాక్ గట్టిగా తొలగించి లోపలి ప్రవేశించి,రెండు బీరువాల తలుపులను దండగులు తొలగించినట్లు గుర్తించారు. బీరువాలో ఉంచిన 15 గ్రాముల సాధనగ్లర్స్ 25 గ్రాముల సాదా నెక్లెస్ కమ్మలు జత చెట్టు 250 గ్రాముల వేస్ట్ గోల్డ్ మొత్తం కలిపి 29 తులాలు బంగారు వస్తువులతో పాటు నాలుగు లక్షల పదివేల నగదును ఎత్తుకెళ్లినట్లు బాధితులు పోలీసులకు వివరించారు. సిఐ సుబ్బరాయుడు క్లూస్ టీం బృందంను పిలిపించి దొంగల కోసం వేలిముద్రలను సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ఇండియా కూటమి గెలిస్తేనే సమస్యల పరిష్కారం...

ధర్మవరం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రంగన అశ్వర్థ నారాయణ

మాట్లాడుతున్న రంగన అశ్వర్థ నారాయణ

విశాలాంధ్ర-ధర్మవరం : ఇండియా కూటమిని గెలిపిస్తే ధర్మవరం నియోజకవర్గ సమస్యలు పరిష్కారం అవుతాయని, హస్తం గుర్తుకే ఓట్లు వేసి, వేయించి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ధర్మవరం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రంగన అశ్వర్థ నారాయణ తెలిపారు. శనివారం మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు అవగాహన, మంచి ఆలోచనతో ఓట్లు వేయాలని తెలిపారు. ఓసీ, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలకు తాను సమసలు కచ్చితంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో నాలుగు మండలాలైన ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలో తన ప్రచారాన్ని సాధ్యమైనంత వరకు కొనసాగించానని, సమయాభావం లేనందున కొన్ని గ్రామాలలో ప్రచారం చేయలేదని, కావున ప్రజలు మన్నించి, నియోజకవర్గ ప్రజలందరూ కూడా తప్పక కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించాలని కోరారు.

గడినాడు కన్నడిగలుగా గుర్తింపు తీసుకువస్తా..

- ఒక్కలిగా బీసీ నుండి ఓబీసీలో జాబితాలో చేర్పించే బాధ్యత నాదే..

- మడకశిర కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తేనే రాష్ట్ర అభివృద్ధి ..

- కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డి.కె శివకుమార్..

విశాలాంధ్ర-రొళ్ల : మండల కేంద్రంలో చివరి రోజు ఎన్నికల ప్రచారంలో కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ పాల్గొని ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటపడిందని మళ్లీ కాంగ్రెస్ పార్టీ మడకశిరలో గెలిస్తే రఘువీరారెడ్డి సారథ్యంలోని ప్రాంతం అభివృద్ధి చెందడమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు అన్ని రకాలుగా రాష్ట్రానికి అండదండలుగా ఉంటూ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతామని పేర్కొన్నారు. కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉండే మడకశిర ప్రాంతాన్ని గడినాడు కన్నడిలుగా గుర్తింపు తీసుకుని వచ్చే బాధ్యత నేనే తీసుకుంటానని మరియు ఒక్కలిగల పూర్తి బాధ్యత నేనే తీసుకొని ఓ.బి.సి లో చేర్చడం ఖాయమని, దేశ ప్రధానమంత్రిగా రాహుల్‌గాంధీ ప్రమాణ స్వీకారం అయిన వెంటనే రఘువీరారెడ్డి నేను మా మంత్రి కే.ఎన్ రాజన్నతో కలిసి ఢిల్లీలోని పెద్దలతో మాట్లాడి అత్యధికంగా మడకశిర నియోజకవర్గం అభివృద్ధికి మడకశిర ప్రాంత ప్రజల కష్టసుఖాలను తీర్చే బాధ్యత తీసుకుంటామన్నారు. అనంతరం మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి కరికెర సుధాకర్‌ను గెలిపించి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి షాహిన్ ఇద్దరినీ హస్తం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. రఘువీరారెడ్డి మాట్లాడుతూ వైసీపీ, టీడీపీలు ఓట్ల కోసం అనేక రకాలుగా మా ప్రాంత ప్రజలను మభ్యపెట్టడం జరుగుతుందని వాళ్లు ఓటుకు వెయ్యి రూపాయలు పదైదు వందలు రూపాయ లతో ఓటు కొనుగోలు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని అలాటి వారికి తగిన గుణపాఠం నేర్పించే బాధ్యత మీ అందరిపైన ఉందని కేవలం డబ్బుకు ఆశపడి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మీ దినసరి ఆదాయం రూ.1500లకు నేను తీసుకొస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, 10 వేల మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం..

- రిటర్నింగ్ ఆఫీసర్, ఆర్డీఓ వెంకట శివరామిరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం : నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలో ఈనెల 13వ తేదీన నిర్వహించబడే ఎన్నికల పనులు సర్వం సిద్ధం చేయడం జరిగిందని రిటర్నింగ్ ఆఫీసర్, ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన పోలింగ్ బూతులలో కూర్చొను పోలింగ్ ఏజెంట్లు తమ నియామకములో గల ఫారం 10లో అన్ని విషయాలు భర్తీ చేసి, అభ్యర్థి గాని, ఎన్నికల ఏజెంట్ గాని తగిన వివరాలు సంతకాలతో నేరుగా ఆయా పోలింగ్ బూత్ పిఓలకు వెంటనే చేర్చాలని తెలిపారు. నాలుగు నియోజకవర్గాలలో 290 పోలింగ్ బూతులను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా పోలింగ్ బూతులకు పిఓలు ఏపీవోలు కూడా సిద్ధంగా ఉన్నారని, ఎన్నికలకు సంబంధించిన ఈవీఎం, తదితర పరికరాలను శనివారం నాడు మార్కెట్ యార్డులో పోలీస్ బందోబస్తు నడుమ అన్ని పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఈ నెల 13వ తేదీన నిర్వహించబడే ఎన్నికలు ఆయా పోలింగ్ బూతుల వద్ద ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఉంటుందని, ఆయా సమయాలలో ఓటర్లు అందరూ కూడా తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నియోజకవర్గంలో ధర్మవరం టౌన్ లో 105 పోలింగ్ బూతులు, రూరల్ పరిధిలో 49, బత్తలపల్లి లో 42, తాడిమర్రిలో 32, ముదిగుబ్బలో 62 వెరసి 290 పోలింగ్ బూతులు సర్వం సిద్ధం కావడం జరిగిందని తెలిపారు. ఈనెల 12వ తేదీన నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ బూతులకు ధర్మవరంలోని మార్కెట్ యార్డ్ ద్వారా పిఓ అండ్ ఏపీవో అధికారులకు ఎన్నికల సామాగ్రిని, పోలీస్ పహారా నడుమ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో ఉండాలని తెలిపారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం : అభివృద్ధిని చూసి ఓటు వేయాలని వైసీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ నేను రాజకీయాలకు కొన్ని కారణాల వల్ల తల్లిదండ్రుల ఇష్టమేరకు ప్రవేశించానని, దివంగత రాజశేఖర్ రెడ్డి అప్పట్లో తనను ధర్మవరం ఇంచార్జిగా నియమించారని, తాను ఎమ్మెల్యేగా ఉన్న మూడుసార్లు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానే తప్ప, లబ్ధి కోసం పనిచేయలేదని తెలిపారు. కష్ట కాలాలలో నాకు మా నాయకులు, కార్యకర్తలు తోడునీడుగా ఉండి నన్ను విజయం వైపు చూపినందుకు వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కులాలకు రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధిని చేశారని స్పష్టం చేశారు. పార్టీని నమ్ముకున్న వారందరికీ కూడా నా పరంగా వారికి సముచిత స్థానాన్ని కూడా కల్పించడం జరిగిందని తెలిపారు. గుడ్ మార్నింగ్ అనే కార్యక్రమాన్ని మరింత మంచి గుర్తింపు తెచ్చేలా చేశామన్నారు. దిగజారుడు రాజకీయం నాకు చేతకాదని, ప్రజలు కూడా ఆలోచించి తన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని తెలిపారు.

పట్టణంలో మహిళల భారీ ర్యాలీ... పట్టణంలోని 40 వార్డులలో గల మహిళలు శనివారం ఉదయం భారీ ఎత్తున ర్యాలీ నిర్వహిస్తూ తమ ప్రచారాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి, సతీమణి సుప్రియ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేతిరెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను ప్రతి చోట పంపిణీ చేశారు.

వైసీపీ నాయకుల దాడి సమంజసం కాదు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని వైసీపీ నాయకుల దౌర్జన్యానికి అడ్డూ, అదుపు లేకుండా పోతోందని, పట్టణంలోని కొత్తపేటలో టీడీపీకి చెందిన మాజీ కౌన్సిలర్ మాదన మహేశ్వరి కుటుంబ సభ్యులపై శుక్రవారం రాత్రి మారణాయుధాలతో దాడి చేయడం నానా దుర్భాషలాడడం సమంజసం కాదని చేనేత మహిళ నాయకురాలు, తొగట వీర క్షత్రియ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు జయశ్రీ అన్నారుజ శనివారం విలేకరులతో మాట్లాడుతూ కౌన్సిలర్ భాగ్యలక్ష్మి భర్త కేశవరెడ్డి మరికొందరు వాగ్వాదానికి దిగడం, దుర్భాష లాడడం ఆగ్రహంతో ఊగిపోయిన వారు మారణాయుధాలతో సుబ్బయ్యతో పాటు అతని భార్య మాదన మహేశ్వరి, కుమారులు దివాకర్, గణేష్‌పై దాడి చేసి తీవ్రంగా గాయ పరచడం దారుణం అని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే సత్య కుమార్ యాదవ్ తో పాటు పరిటాల శ్రీరామ్ వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగిందని తెలిపారు. కేతిరెడ్డి ఓటమి భయం పట్టుకొని దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. ప్రజా క్షేత్రంలో ప్రజాబలంతో గెలవాలి తప్ప ఇలా దాడులు చేయడం పలికారు. ఇప్పటికైనా పోలీసులు దాడుల చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి బాధితులకు న్యాయం చేయాలన్నారు

గోరంట్లలో మహిళా మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు ...

పరిశీలించిన తహసిల్దార్, ఎంపీడీవో

విశాలాంధ్ర-గోరంట్ల : సోమవారం 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గోరంట్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మహిళా మోడల్ పోలింగ్ స్టేషన్‌ను పింక్ కలర్‌లో ఏర్పాటు చేశారు. మహిళలకు ఆకట్టుకునేలా ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరిచేలా సిద్ధం చేశారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ వంశీ కృష్ణ, తహసీల్దార్ అక్బల్ బాషా, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, సచివాలయ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 12, మే 2024

నా మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్ని నెరవేరుస్తా

స్వతంత్ర అభ్యర్థి స్వామి పరిపూర్ణానంద

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం స్వతంత్ర అభ్యర్థి .. స్వామి పరిపూర్ణానంద తన కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి తన అగ్గిపెట్టె గుర్తుకు ఎందుకు ఓటు వేయాలో, ఓటు వేస్తే ఎలాంటి అభివృద్ధి ఉంటుందో వివరించారు. ప్రతి ఇంటికీ లక్ష రూపాయలు లబ్ధి ఎలా చేకూరుస్తారో, ప్రతి ఇంటికి 150 యూనిట్లు ఉచిత కరెంటును ఎలా ఇస్తారో మీడియా ముందు వివరించారు. స్వామి పరిపూర్ణానంద మాట్లాడుతూ, సోలార్ పవర్ ద్వారా ప్రతి ఇంటికీ 150 యూనిట్ల ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తామని, పట్టణంలోని ప్రతి ఇంటకీ రోజుకు 40 లీటర్ల ఉచిత మంచినీటిని అందిస్తామని, ఏ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన సంక్షేమ పథకాలతో పాటు తన మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్ని నెరవేరుస్తానని, ప్రతి ఇంటికి 150 యూనిట్ల విద్యుత్తును 40 లీటర్ల మంచినీటిని పంపిణీ చేస్తూ రెండు సంవత్సరాలకు లక్ష రూపాయలు లబ్ధి చేకూరే విధంగా ప్రణాళిక అన్నారు. హిందూపురం అభివృద్ధి కోసం తాను ప్రకటించిన ఏడు ప్రణాళికలతో పాటు మరో తొమ్మిది నవ సంకల్పాలను నెరవేరుస్తూ 150 యూనిట్ల విద్యుత్తును ఉచితంగా ప్రభుత్వానికి సంబంధం లేకుండా తాను అందిస్తానన్నారు. తాను ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టిన తన భక్తులు తన పిలుపుమేరకు వారి వారి పేరు మీద అభివృద్ధి కార్యక్రమాలను చేపడతానన్నారు. ప్రపంచవ్యాప్తంగా తనకున్న పరిచయాలతో తన భక్తులచే హిందూపురాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలన్నదే తన సంకల్పమని, 6000 నుంచి 7000 మెజారిటీతో తాను అగ్గిపెట్టె గుర్తుతో విజయం సాధిస్తాం అన్న ధీమా వ్యక్తం చేశారు.

ఇప్పటికే అగ్గిపెట్టె గుర్తు ప్రతి గ్రామంలోకి వెళ్లిందని గ్రామాల్లో తాను ప్రచారానికి వెళ్ళినప్పుడు మహిళలు స్వచ్ఛందంగా అగ్గిపెట్టెని చూపిస్తున్నారన్నారు. తాను అసెంబ్లీలో అడుగు పెడితే అసెంబ్లీలోని సభ్యులకు సభ మర్యాదలను నేర్పిస్తానన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా తాను గెలిచిన తర్వాత ఇరు పార్టీలకు హంగ్ ఏర్పడితే హిందూపురం ప్రజలు ఏ పార్టీకి మద్దతు పలికితే ఆ పార్టీకి మద్దతిస్తానని, స్వతంత్ర అభ్యర్థిగా కొనసాగితే ఏ ప్రభుత్వం ఏర్పడితే, ఆ ప్రభుత్వం ద్వారా తన వ్యక్తిగతంగా హిందూపురాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. గెలిచిన వెంటనే హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ గా తీర్చిదిద్దే విధంగా అడుగులు వేస్తానని, తాను మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రతి అంశాన్ని నెరవేర్చగల నమ్మకం సత్తా తనకుందన్నారు. ఈనెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తనకు ఒక్క అవకాశం ఇస్తే హిందూపురం రూప రేఖలను మారుస్తానన్నారు. సమయ భావం తక్కువ ఉండడంతో తాను ప్రత్యక్షంగా అందరినీ కలవలేకపోయినా తన కార్యకర్తలు భక్తులు విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారని తాను గెలిచిన తర్వాత తనకు వేరే ఏ ఇతర వ్యాపారాలు వ్యాపకాలు లేవని తన ఐదు సంవత్సరాల కాలాన్ని హిందూపురం అభివృద్ధి కోసమే వెచ్చిస్తానని తెలిపారు.

టీడీపీని ఆశీర్వదించండి.. నమ్మకాన్ని వమ్ము చేయం

రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం ఎస్ రాజు

విశాలాంధ్ర-అగళి : చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు అని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.ఎస్ రాజు వెల్లడించారు. రేపు జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆశీర్వాదించాలని అధికారంలోకి రాగానే హంద్రీనీవా ద్వారా మడకశిర నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీటితో నింపి రైతులను ఆదుకుంటామని అదేవిధంగా ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేసి శాశ్వతంగా తాగునీటి సమస్య తీరుస్తామన్నారు. మండలకేంద్రం తోపాటు రామాపురం గ్రామాల్లో శనివారం టీడీపీ, జనసేన,బీజేపీ కార్యకర్తలతో కలిసి రోడ్డు షో నిర్వహించారు. మడకశిరలో వసూల్ రాజా వల్ల రెండు వేలు ఇళ్లు నిర్మాణానికి నోచుకోలేదన్నారు. సొంత స్థలంలో ఇళ్లు నిర్మాణం చేసుకోవాలన్న కూడా వసూల్ రాజాకు ముడు పులు చెల్లించుకోలేక ఇళ్లు నిర్మించుకోలేకపోయారని తెలిపారు. ఈ ఐదు సంవత్సరాలలో అంగన్వాడీల పోస్టులు, స్వీపర్ పోస్టుల వరకు డబ్బులు తీసుకొని ప్రజలను ఇబ్బంది పెట్టారని టీడీపీ ప్రభుత్వం రాగానే లంచాలు తీసుకోకుండా పని చేయడం జరుగుతుందన్నారు. మడకశిర నియోజక వర్గంలో పరిశ్రమలు, సాగు తాగునీరు కల్పిస్తామన్నారు.

చేసిన అభివృద్ధిని చూసి పట్టం కట్టండి ....

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : ప్రజలందరూ వైసీపీని ఆదరిస్తే అభివృద్ధి మన వెంటే ఉంటుందని వైకాపా నాయకులు కల్యం సురేష్, కల్యం నాగరాజులు పేర్కొన్నారు. శనివారం మండలంలోని కల్యం గ్రామంలో వారు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని, రాయదుర్గంలో మెట్టు గోవిందరెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలని, ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైసీపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గడిచిన ఐదు సంవత్సరాల పాలనలో జగన్ మోహన్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేసి, అనేక పథకాలను తీసుకువచ్చి ప్రజలకు చేరువ చేశారన్నారు.

కేటు రెడ్డికి ఓటుతో గట్టిగా సమాధానం చెప్పాలి..

విశాలాంధ్ర-ముదిగుబ్బ : ధర్మవరం నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ హిందూపూర్ పార్లమెంట్ అభ్యర్థి బికే పార్థసారథిలు, ముదిగుబ్బ మండల కేంద్రంలోని కాకతీయ హోటల్ నుంచి కదిరి రోడ్ హెచ్పి పెట్రోల్ బంకు వరకు భారీ జన సందోహం మధ్య ప్రజలకు అభివాదం చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గాన్ని బందీగా చేసి ధర్మవరం నియోజకవర్గ ప్రజలను బందీలుగా చేసి ఎక్కడ భూములు కనబడితే అక్కడ కబ్జాలు చేసుకుంటూ కేతిరెడ్డిని కేటురెడ్డి అంటూ ఆ కేటిరెడ్డి అరాచకాలకు, ఆయన వెంట ఉన్న రౌడీలకు గుణ పాఠం చెప్పే అవకాశం మనకు ధర్మవరం నియోజకవర్గం ప్రజలకు వచ్చింది, అదేవిధంగా ధర్మవరం నియోజకవర్గం అంతర్జాతీయ ఖ్యాతి సాధించాల్సిన ప్రాంతాన్ని భయానక ప్రాంతంగా సృష్టించిన కేటు రెడ్డికి సమాధానం చెప్పాల్సిందే నంటూ, అభివృద్ధి చేయకుండా సంక్షే మాలు పట్టించుకోకుండా కాలక్షేపం చేశారు, అనేక అసత్య ఆరోపణలు చేస్తున్నారు, ప్రజలు ఎవరు వాటిని పట్టించుకోకండి అంటూ కేతిరెడ్డిపై ఘాటు విమర్శలు గుప్పించారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన ల్యాండ్ టైటిలింగ్ జీవో పత్రాలను తగులబెట్టారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి టీడీపీ, జనసేన, బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం సాధ్యం...

విశాలాంధ్ర-రాప్తాడు : అన్ని విధాలా వెనుకబడిన ఏపీ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం, సంక్షేమ పథకాలు అమలు చేయడం కేవలం జగన్‌తోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. రామగిరి మండలం పేరూరు, చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురం గ్రామాల్లో చివరి రోజు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. టిడిపి అధినేత చంద్రబాబు తప్పుడు హామీలు ఇచ్చి అబద్దాలతో పాలన సాగించారని విమర్శించారు. మాజీ మంత్రి పరిటాల సునీత ఆమె కుటుంబ సభ్యులు దోచుకోవడం దాచుకోవడం తప్ప నియోజకవర్గానికి చేసింది శూన్యమని విమర్శించారు. సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబము లబ్ధి పొందినదని ఈ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మళ్ళీ జగన్ సీఎం కావాలని అన్నారు. హిందూపురం ఎంపీగా బోయ శాంతమ్మను, రాప్తాడు ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యువత అభివృద్ధి కోసం బాబును మళ్లీ రప్పిద్దాం..

విశాలాంధ్ర-బుక్కపట్నం: యువత అభివృద్ధి చెందాలన్న 20 లక్షల ఉపాధి అవకాశాలు కావాలన్నా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకుందామని టీడీపీ యువ నాయకుడు కెంపరాజు రాజశేఖర్ గౌడ్, నాయకులు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో కెంపరాజు ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి పార్థసారథి, ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి, మద్దతుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ సర్వజన సంక్షేమం కోసం చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందామని టిడిపి జనసేన బిజెపి కూటమి అధికారంలోకి వస్తేనే సూపర్ సిక్స్ పథకాలు ప్రజలందరికీ అందుతా యని తెలిపారు. అభివృద్ధి సంక్షేమం జరగాలంటే చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా యువ నాయకుడు రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ 13వ తేదీన జరగబోయే ఎన్నికలలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులైన సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ర్యాలీ స్థానిక మరువాంజన స్వామి గుడి, ప్రధాన రహదారి, శివాలయం వీధి, బైపాస్ రోడ్డు మీదుగా సాగింది. నాయకులు మాజీ సర్పంచ్ సాకే యశోద, మాజీ ఎంపీపీ బాలు, చిన్న కృష్ణ,సుబ్బారెడ్డి, లావణ్య గౌడ్, సయ్యద్ బాషా, సతీష్ రాయల్, వెంకటరాముడు,దాసరి శ్రీనివాసులు, మంజునాథ్, గొర్ల కృష్ణ, సుధీర్, నరేష్ పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్లకు యథేచ్ఛగా డబ్బు, మద్యం పంపిణీ....

విశాలాంధ్ర-కొత్తచెరువు : సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంకాలంతో ముగయడంతో అధికార పీఠాన్ని దక్కించుకోవడానికి ఇరు పార్టీల నాయకులు ఓటర్లకు యదేచిగా డబ్బు మద్యం పంపిణీ చేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుండి పోటాపోటీగా గ్రామాల్లో ప్రచారాలు నిర్వహించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న టీడీపీ, వైసీపీ నాయకులు ఓటర్లు ఒక్కొక్కరికి 2 వేల రూపాయల చొప్పున ఆయా పార్టీల నాయకుల ద్వారా ప్రజలకు అందజేస్తున్నారు. రాత్రింబవళ్లు ఈ డబ్బు పంపిణీ నిర్వహిస్తున్నారు. ఎన్నికల అధికారులు కానీ పోలీసులు గానీ ఏ మాత్రం పట్టించుకోలేదు, ఎన్నికల నిబంధనల ప్రకారం ఓటర్లకు ఎలాంటి ప్రలోభాలకు గురిచేయ కూడదని బహిరంగంగా ఎన్నికల కమిషనర్ చెప్తున్నారు. కానీ వారి ఆదేశాలు చేస్తూ వీటిని కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా ఎన్నికల అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పోలింగ్ రోజు దుకాణాలను మూసివేయండి...

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఎన్నికల నిబంధనం ప్రకారం ఈ నెల 13వ తేదీ సోమవారం ఎన్నికల పోలింగ్ జరుగుతున్నందున కొత్త చెరువులోనే వ్యాపారస్తులు దుకాణాలను, హెూటళ్లను మూసివేయాలని సిఐ రాజా రమేష్ తెలిపారు. ఎన్నికల నియమాల్లో భాగంగానే వ్యాపారులు సహకరించాలన్నారు. అలాగే మద్యం దుకాణాలు 48 గంటలు ముందుగానే బంద్ నిర్వహించామన్నారు. మండలంలో ప్రశాం తంగా ఎన్నికలు జరగడానికి భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున గుంపులు గుంపులుగా ఉండకూడదు అన్నారు.

ఓటర్ స్లిప్పులు అందక ఇక్కట్లు

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండలంలో పలు గ్రామాలలో ఓటర్ స్లిప్పులు బిఎల్వోలు సచివాలయ సిబ్బంది సక్రమంగా పంపిణీచేయక పోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్నికల నిబంధనలు ప్రకారం బిఎల్వోలు ఆధ్వర్యంలోనే ఈ ఓటర్ స్లిప్పులను వారి ఇళ్ల వద్దకే వెళ్లి 48 గంటలు ముందుగానే చేరవేయాల్సి ఉంది. ఇప్పటికీ అవి అందకపోవడంతో సచివాలయాల చుట్టూ తిరుగుతున్న పట్టించుకున్న వారు లేరు. కొత్తచెరువు మేజర్ పంచాయతీలో పలు వార్డులలో ఓటర్లకు ఇప్పటికీ ఓటర్ స్లిప్పులు అందకపోవడంతో ప్రజలే డబ్బులు చెల్లించి నెట్ సెంటర్లలో తీసుకొని వస్తున్నారు. ఇన్ని జరుగుతున్న రెవిన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదు. జిల్లా ఎన్నికల అధికారి వెంటనే స్పందించి అందరికీ ఓటర్ స్లిప్పులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఏ ప్రభుత్వం చేయని లబ్ధి వైసీపీ చేసి చూపింది..

ఇంటింటి ప్రచారం చేస్తున్న వైసీసీ నాయకుడు సయ్యద్

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని ఐదో, ఆరో వార్డులలో ఐదో వార్డ్, అడ్డు వారి వీధి ఇంచార్జ్ వైసీపీ నాయకుడు సయ్యద్ ఆధ్వర్యంలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పేదల పాలిట వరం లాంటిది అన్నారు. ఎందుకంటే దేశంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా కరోనా సమయంలో, ప్రస్తుతం పేదలకు సంక్షేమ పథకాల రూపంలో నగదు అందించిందన్నారు. దీంతో కరోనా సమయంలో పేద ప్రజలు ఇబ్బందులు పడకుండా ఆ నగదును సద్వినియోగం చేసుకున్నారన్నారు. అవ్వ, తాతలకు ఇంటింటికి పెన్షన్ అందించిన ప్రభుత్వం వైసిపి అన్నారు. రాబోవు ఎన్నికలలో వైసిపి కి ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు శివ, సీనా, చంద్ర, అల్తాఫ్, అంజన్ పాల్గొన్నారు.

వైసీపీ వీడి టీడీపీలోకి చేరిక...

టీడీపీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధిలోని తురకలపట్నం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు శనివారం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలోకి 35 కుటుంబాల వారు పార్టీలో చేరారు. వారందరికీ సాధనంగా ఆహ్వానించి కండరాలు వేసి తురుకల పట్నం గ్రామం చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధి పనులు వాటి వివరాలు గురించి సవిత వివరించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పుట్టపర్తిలో ఎన్డీఏ కూటమికి సంపూర్ణ మద్దతు

మాట్లాడుతున్న వడ్డెర సంఘం నాయకులు

విశాలాంధ్ర-పుట్టపర్తి : రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో పుట్టపర్తి నుంచి పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి, హిందూ పురం పార్లమెంట్ ఎంపి అభ్యర్థి పార్థసారథి విజయ కేతనం ఎగురవేస్తారని వడ్డే సిమెంట్ పోలన్న, వడ్డెర సంఘం అధ్యక్షుడు జరిపిటి కృష్ణమూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలో అత్యధిక ఓట్లు కలిగిన సామాజిక వర్గం మాది అని, మేము స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసి ప్రచారంలో తిరుగుతుంటే అధిష్టానం నుంచి ఉమ్మడి జిల్లాల పరిశీలకుడు రవీంద్ర (నాని) , పార్థసారధి మా దగ్గరికి వచ్చి మీరు నామినేషన్ ఉపసంహరణ చేసుకోండి మీకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. దానికి కట్టుబడి మేము గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు, వస్త్రాలు పంపిణీ వంటివి చేసినా కూడా టిడిపి అధిష్టానం మాట జవదాటకుండా పార్టీకి కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. హిందూపురం పార్లమెంటులోని అన్ని నియోజకవర్గాల్లో తిరిగి వడ్డెర సామాజిక వర్గాన్ని, బీసీ, ఎస్టీ, ఎస్టీల ప్రజలను చైతన్యపరచామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులు, ఎంపీ అభ్యర్థుల గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

రాత్రి వేళ ముమ్మర తనిఖీలు..

విశాలాంధ్ర-అనంతపురం : పోలింగ్ సమీపిస్తుండటంతో అనంతపురం నగర పోలీసులు జిల్లా కేంద్రంలో తనిఖీలు విస్తృతం చేశారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలతో నిన్న రాత్రి నిరవధిక తనిఖీలు కొనసాగాయి. అనంతపురం డీఎస్పీ టి.వి.వి ప్రతాప్ నేతృత్వంలో జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారులు, కూడళ్లు, కాలనీలు, శివారు ప్రాంతాలలో వాహనాలను చెకింగ్ చేశారు. ఓటర్లను ప్రభావితం చేసే డబ్బు, లిక్కర్, ఎన్నికల తాయిలాలకు సంబంధించిన సామాగ్రి అక్రమ రవాణా చేయకుండా నియంత్రించారు. ఆర్టీసీ బస్టాండు, రైల్వే స్టేషన్ లలో తనిఖీలు నిర్వహించి అనుమానితులను, వారు తీసుకెళ్తున్న లగేజీ బ్యాగులను లోతుగా చెక్ చేశారు. ఈ తనిఖీలలో సి.ఐలు రెడ్డెప్ప, క్రాంతికుమార్, ధరణీకిశోర్, ప్రతాప్ రెడ్డి, స్థానిక పోలీసులతో పాటు కేంద్ర సాయుధ పోలీసులు పాల్గొన్నారు.

ఓటు కోసం వలసవాసులు పల్లె బాట

విశాలాంధ్ర-అమడగూరు: మండలంలోని పలు గ్రామాల నుండి కూలీలకు పనులు దొరకక, రైతన్నలకు పంటలు పండక సొంత గ్రామాలలో అప్పులపాలై జీవనోపాధి కోసం ఉన్న ఊరు వదిలి వందలాదిమంది హైదరాబాదు, కర్ణాటక, కేరళల రాష్ట్రాలకు వలసలు వెళ్లిన గ్రామీణ ప్రజలు తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకొనటానికి వందలాది రూపాయలు ఖర్చుపెట్టి శని ఆదివారాలు సెలవులు కావడంతో సోమవారం ఓటు వేసి తీరాలని తమ గ్రామాలకు చేరుకునీ, కుటుంబ సభ్యులతో బంధుమిత్రులతో, స్నేహితులతో ఓటు పండుగను చేసుకుంటున్నామన్నారు.

ల్యాండ్ టైటాలింగ్ జీవో కాపీలను దహనం చేసిన కూటమి నాయకులు

విశాలాంధ్ర-పెనుకొండ : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ల్యాండ్ టైటలింగ్ జీవో కాపీలను టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆదివారం పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల పాలిట శాపంగా మారిన ల్యాండ్ టైటిలింగ్ జీవోలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నందున వాటిని తెలుగుదేశం పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తున్నదన్నారు. రైతుల భూములు రైతులకే చెందే విధంగా చట్టం తెచ్చేందుకు తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శ్రీరంగరాజుపల్లి సర్పంచ్ కుటుంబ సభ్యులు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-పెనుకొండ: నియోజకవర్గ పరిధిలోని పరిగి మండలం శ్రీరంగరాజుపల్లి పంచాయతీ సర్పంచ్ మల్లక్క కుమారుడు అశోక్, శివతో పాటు 30 కుటుంబాలు టీడీపీలోకి చేరారు. అలాగే రొద్దం మండలం గోనీమేకలపల్లి గ్రామానికి చెందిన వారందరికి 30 కుటుంబాల వారికి శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీరాములు, ఆదినారాయణ, విష్ణు, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి..

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక అభ్యర్థన

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థిగా టియన్ దీపికగా మీలో నేనూ కలసి ప్రచారంలో పాలు పంచుకున్నాము. హిందూపురం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో రాయల సీమ రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచనల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టాను. ప్రత్యక్షంగా పరోక్షంగా నియోజకవర్గం లోని ప్రతి గడపను, ప్రతి ఊరును, వార్డును, తిరిగి సమస్యలను తెలుసుకొని అభివృద్ధి పనులు నా దృష్టికి వచ్చిన సమస్యలను తీర్చాను. ఒక్క అవకాశం కల్పించండి.... మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తాను. ఈవీఎం బ్యాలెట్ నమూనాలో ఎమ్మెల్యే అభ్యర్థి వరుస నెం.2 మీద కురుబ దీపిక అనే నా ఫ్యాను గుర్తుకు మీ అమూల్యమైన ఓట్లు వేసి, వేయించి హిందూపురం అభివృద్ధి చేసుకుందామని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టియన్ దీపిక స్థానిక నియోజకవర్గం ప్రజలను అభ్యర్థించారు.